విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

శుక్రవారం 08, డిసెంబరు 2023 4 పేజీలు

తుఫానుకు దెబ్బతిన్న వరి పంట పొలాలను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: మిచౌంగ్ తుఫాన్ కారణంగా దెబ్బ తిన్న వరి నారుమళ్లు,ఉద్యానపంట నష్టాల అంచనాలను పారదర్శకంగా, పటిష్ఠంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ యం.హరి నారాయణన్, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. కోవూరు నియోజవర్గ పరిధిలోని ఇందుకూరుపేటమండలం, ఇందుకూరుపేట గ్రామంలో మిచౌంగ్ తుఫాను దాటికి దెబ్బతిన్న వరి పంట పొలాలను గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఆనంతరం జంగాలవారి దొరువు గ్రామానికి వెళ్లే రహదారిలో వున్న యల్లవ కాలువను జిల్లా కలెక్టర్ పరిశీలించి, పంట పొలాల్లో నిలిచి ఉన్న వర్షపు నీరు త్వరితగతిన వెళ్లేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దెబ్బ తిన్న వరి నారుమళ్లు, ఉద్యాన పంట నష్టాల అంచనాలను పారదర్శకంగా, పటిష్ఠంగా నిర్వహించడంతో పాటు పంట దెబ్బతిని నష్టపోయిన రైతులకు రాయితీతో విత్తనాలు అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ సుబ్బయ్య, వ్యవసాయశాఖ ఎడి ప్రేమ్ కుమార్, ఎంపిడిఓ నాగేంద్ర, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరికీ నూతన ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ

డా.వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం కరప్రతాలను ఆవిష్కరించిన మంత్రి కాకాణి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ప్రజలందరూ పూర్తిస్థాయి అవగాహన కలిసి ఆరోగ్యశ్రీ సేవలను సక్రమంగా వినియోగించుకునేలా ప్రతిఒక్కరికీ నూతన ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేయనున్నట్లు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం నగరంలోని మంత్రి క్యాంపుకార్యాలయంలోడా.వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా వైద్యం పొందడం ఎలా? అనే కరప్రతాలను ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రంరెడ్డితో కలిసి మంత్రి ఆవిష్కరించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఎఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు వెళ్లి ఆరోగ్యశ్రీ కరప్రతాలను అందించి ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా ఎలా వైద్యం పొందాలో ప్రజలకు అవగాహన కల్పిస్తారన్నారు. స్మార్ట్ ఫోన్లలో ఆరోగ్యశ్రీ యాప్‌ను డౌన్‌లోడ్ చేయిస్తారని చెప్పారు. జనవరి 18 నుంచి అర్హులందరికీ నూతన ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ఇప్పటికే వైద్యరంగంలో ఫ్యామిలీ డాక్టర్ విధానం, వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్‌ల ఏర్పాటు, 104, 108 సేవలు వంటి విప్లవాత్మక మార్పులకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. ప్రజలందరికీ సమర్థవంతంగా ఆరోగ్యశ్రీ సేవలు అందాలన్నారు. ఒక్కరూపాయి ఖర్చు లేకుండా వైద్యం అందించాలనే గొప్పలక్ష్యంతో నూతన ఆరోగ్యశ్రీ కార్డులను అందించేందుకు శ్రీకారం చుట్టనున్నట్లు చెప్పారు. ప్రజలందరూ కూడా పూర్తిస్థాయి అవగాహన కలిగి ఆరోగ్యశ్రీసేవలను వినియోగించు కోవాలని పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్‌చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పేదమహిళలకు ఆటోలు అందచేసిన మంత్రి గోవర్ధన్‌రెడ్డి

విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు : మహిళా సాధికారతే ప్రధాన లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కె టింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు.గురువారం నగరంలోని డైకస్ రోడ్డులో క్యాంపు కార్యాలయంలో ఉన్నతి (ఎస్సి, ఎస్టి సబ్‌ప్లాన్) పథకం ద్వారా మహిళా శక్తి పేరుతో పేద మహిళలకు ఆటోలను మంత్రిగోవర్ధన్ రెడ్డిఅందజేశారు. ఈసందర్భంగా మంత్రిమాట్లాడుతూ మహిళల జీవనప్రమాణాలు పెంచ డమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. స్వయం సహాయక సంఘాల్లో పేద మహిళలకు 10శాతం లబ్దిదారుని వాటా, 90శాతం వడ్డీలేని రుణంతో ఆటోలను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో 220 ఆటోలను పంపిణీ చేస్తుండగా, జిల్లాలో 10 ఆటోలను అందజేస్తున్నట్లు చెప్పారు. డ్రైవింగ్ లైసెన్సు కలిగి, శిక్షణ పొందిన మహిళలందరూఈఅవకాశాన్ని వినియోగించుకుని, పురుషులతో సమానంగారాణించాలని మంత్రి పిలుపు నిచ్చారు.మహిళా సాధికారత దిశగా పని చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి మహిళలకు 50శాతంరిజర్వేషన్లు,నామినేటెడ్ పదవులు కేటాయించినట్లు గుర్తు చేశారు. అనంతరం ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రంరెడ్డి, నెల్లూరు నగర మేయర్ స్రవంతి, జిల్లా కలెక్టర్ ఎం హరినారాయణ్,డిఆర్‌డిఎపిడి సాంబశివారెడ్డితో కలిసిమంత్రి జెండా ఊపి ఆటోలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎంలు రెహనా, షరిత, పెంచలబాబు, శ్కైలజ నాగమణి, లలిత సుజీవన తదితరులు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తిని చాటుదాం : ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌రెడ్డి

విశాలాంధ్ర - కావలి : "ఆడుదాం ఆంధ్రా" క్రీడా పోటీలకు సంబందించిన కిట్లను స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సచివాలయ సిబ్బందికి అందజేశారు. గురువారం కావలి ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన కావలి ఆర్డీవో శీనా నాయక్ తో కలసి సచివాలయానికి ఒక కిట్టును అందించారు. ఈ సందర్భంగా కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి యువత ప్రతిభను బయటికి తీయాలని "ఆడుదాం ఆంధ్రా" క్రీడా పోటీలు నిర్వహిస్తుండటం ఎంతో సంతోషదాయకంగా ఉందన్నారు. అలాగే నియోజకవర్గంలోని యువతి, యువకులు ఈ కార్యక్రమానికి రిజిస్ట్రేషన్ చేసుకొని ఆటల పోటీలలో వారి ప్రతిభను చూపాలన్నారు. క్రికెట్, బాడ్మింటన్, కబడ్డీ, కోకో, బాస్కెట్బాల్, వివిధ రకాల క్రీడా పోటీలు 50 రోజుల పాటు జరుగుతాయని, 15 ఏళ్లు పైబడిన యువతి, యువకులు ఈ క్రీడా పోటీలలో పాల్గొనవచ్చని, మండల స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి, నియోజకవర్గం నుంచి రాష్ట్ర స్థాయికి యువతీ, యువకులు అర్హత సాధించి కావలి నియోజక వర్గానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, ఎంపీడీవో కృష్ణ మోహన్, వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పేదల కాలనీలను అధికారులు పట్టించుకోరా?

విశాలాంధ్ర - కావలి : తుఫాన్ కారణంగా ఇబ్బందులు పడుతున్న పేదల కాలనీలను అధికారులు పట్టించుకోరా? అని సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య ప్రశ్నించారు. గురువారం సిపిఎం నేతలు కావలి పట్టణంలోనో 6వ వార్డు కోనదిన్నె గిరిజన కాలనీ, కాలేరి గుంట కాలనీలను సందర్శించారు. గిరిజనులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలోకి నీళ్లు పోయి వీధులు జలమయమై ఇప్పటికీ నీళ్లలోనే పిల్లలు, పెద్దలు నడుస్తున్నారని, పనులు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తుఫాను వలన నష్టపోయిన పేదలకు వెంటనే ప్రభుత్వ సహాయం అందించి ప్రజలను ఆదుకోవాలని చెబుతున్నదని, ఇక్కడ మునిసిపల్ అధికారులు, రెవెన్యూ అధికారులు గానీ ఈ కాలనీలను సందర్శించి ప్రభుత్వ సహాయం ఇప్పటివరకు అందించలేదని, ఇది చాలా విచారకరమైన విషయమన్నారు. ఇప్పటికైనా అధికారులు తుఫాను వలన నష్టపోయిన పేదలకు వెంటనే సహాయం అందించి ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వై కృష్ణమోహన్, బి కిష్టయ్య, కే చెన్నయ్య, స్థానిక నాయకులు తలపల రమణయ్య, ఈగ బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పలు వివాహ కార్యక్రమాల్లో కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర - కావలి : స్థానిక తెలుగుదేశం నాయకులు కావ్య క్రిష్ణారెడ్డి గురువారం పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జలదంకి మండలం చిన్నక్రాక గ్రామానికి చెందిన గోసాల శివకుమార్ రెడ్డి- విజయలక్ష్మి దంపతుల కుమారుడు ప్రవీణ్ రెడ్డి వివాహ కార్యక్రమం కావలి పట్టణంలోని శ్రీదేవి కన్వెన్షన్ హాల్ కళ్యాణ మండపంలో జరుగగా, ఈ వివాహ కార్యక్రమంలో క్రిష్ణారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం జలదంకి మండలం బ్రాహ్మణక్రాక గ్రామానికి చెందిన వేలమూరి భాస్కర్ రెడ్డి - సౌజన్య దంపతుల కుమార్తె సాయిశృతి వివాహ కార్యక్రమం నెల్లూరులో జరుగగా, ఈ కార్యక్రమంలో కూడా ఆయన పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

తుఫాన్ బాధితులకు చీరలు, దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - కావలి : తుఫాన్ కారణంగా ఇబ్బందులు పడుతున్న వారికి హ్యాపీ సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం చీరలు, దుప్పట్లు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ముసునూరు మర్రిచెట్టు కొత్త గిరిజన కాలనీలోని గిరిజనుల ఇళ్లల్లోకి నీరు చేరి ఇబ్బందులు పడుతున్న బాధితులను గుర్తించిన హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్ ఘనీబాషా వెంటనే వారికి సాయం అందించారు. ఈ సందర్భంగా ఘనీబాషా మాట్లాడుతూ నాకు చిన్ననాటి స్నేహితుడు అయినటువంటి పెళ్లూరు కృష్ణంరాజు ధాతృత్వంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. వారి తల్లి పెళ్లూరు. సరోజనమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా నిరుపేదలకు సహాయం అందించడం ఎంతో అభినందనీయం అని వారి కుటుంబసభ్యులను అభినందించారు. మిచాంగ్ తుఫాన్ కారణంగా చాలామంది నిరాశ్రయులుగా ఉన్నారని, ఆదుకునేందుకు దాతలు విరివిగా ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు ఎం. మాలకొండారెడ్డి, హ్యాపీ సేవా సంస్థ సలహాదారులు చేవూరి ప్రబయ్య, పెళ్లూరు భవిష్య, పెళ్లూరు నీరజ, వంశి తదితరులు పాల్గొన్నారు.

తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక సేవలు

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: తుఫాను ప్రభావిత ప్రాంతాలలో సహాయక సేవలను ప్రారంభించినట్లు టొయోటా కిర్లోస్కర్ మోటర్ నిర్వాహకులు టి.టకామియా తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. చెన్నై, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రాంతాలలో ప్రత్యేక కస్టమర్ మద్దతు సహాయక సేవలు ప్రారంభించినట్లు తెలిపారు. తమ కస్టమర్ సెంట్రిక్ విధానానికి అనుగుణంగా నెల్లూరు, తిరుపతి, ఒంగోలు, విజయవాడ, రాజమండ్రి , కాకినాడ, గుంటూరు ప్రభావితమైన తమ వినియోగదారుల బాధితులకు కోసం ప్రత్యేక సహాయక చర్యలను ప్రారంభించిందని తెలిపారు. టికేయందాని డీలర్ భాగస్వాములతో ప్రత్యేక అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్లను ఏర్పాటు చేసిందని తెలిపారు. అవసరమైన కస్టమర్లకు తక్షణ సహాయం అందించడానికి ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అదనంగా తమ ఇన్సూరెన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, వరద పరిస్థితులలో తమ వాహన నిర్వహణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మార్గదర్శకాలకు సంబంధించి వినియోగదారులకు అవసరమైన సమాచారాన్ని తెలియజేయడంలో చురుకుగా పాల్గొంటుందని తెలిపారు. పూర్తిస్థాయిలో తమ వినియోగదారులకు సేవలందిస్తున్నామని తెలిపారు.

పొగాకు నారుమడులు పరిశీలన

విశాలాంధ్ర-ఆత్మకూరు : మిచింగ్ తుఫాను కారణంగా వెంకట్రావుపల్లి రైతు భరోసా కేంద్రం పరిధిలోని జాలయ్య నగరంలో ఇటీవల దెబ్బతిన్న పొగాకు నారుమడులను, పంటను జిల్లా వనరుల కేంద్రం డీడీఏ శివన్నారాయణ, ఏఓ శైలజ, శాస్త్రవేత్త విజయ్ నాయక్, ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకు దేవసేనమ్మ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా డీడీఏ శివన్నారాయణ మాట్లాడుతూ పొగాకు నారుమడుల్లో కప్పకన్ను తెగులు సోకి ఉంటే సాఫ్ 2గ్రాములు ఒక లీటరు నీటిని కలిపి వాడాలని సూచించారు. అలాగే పొగాకు నారుకుళ్లు తెగులను గమనిస్తే బ్లైటాక్ 3 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. శాస్త్రవేత్త విజయ నాయక్, ఏఓ శైలజ, ఏడీఏ దేవసేనమ్మలు రైతులకు వలు సూచనలు అందచేశారు. పొలంలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కృష్ణవేణి, ఎంపీఈఓ ఏ ఇంద్రాణి, రైతులు పాల్గొన్నారు.

బాధితులకు దుప్పట్లు, ఆహారం వితరణ

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ : మిచౌంగ్ తుఫాన్ ప్రభావిత బాధితులకు పార్టీ నగర శాఖ ఆధ్వర్యంలో గురువారం దుప్పట్లు, ఆహారాన్ని వితరణ చేశారు. స్థానిక 9వ డివిజన్ పరిధిలోని కుసుమ హరిజనవాడ ప్రాంతంలోని బాధితులకు, ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మనోక్రాంత్ రెడ్డి, నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్ బాబులు వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూబాధితులక బాధితులకు సాయం అందించాల్సిన వైసీపీ ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నగరంలో ఉన్న అన్ని డివిజన్ లలో జనసైనికులు తుఫాన్ బాధితులకు దుప్పట్లు, పాలు, బ్రెడ్ ప్యాకెట్లు , బిస్కెట్ ప్యాకెట్లు అందజేయటం జరుగుతుందన్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా జనసేన అండగా ఉంటుందని భరోసా కల్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో 9వ డివిజన్ ఇంఛార్జి శ్రీకాంత్ , నగర నాయకులు శేషయ్య , నగర కార్యదర్శి శ్రీనివాస ముదిరాజ్ , జగదీష్ రెడ్డి, మని, సాయి , దినేష్ , లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: తుఫాను నేపథ్యంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు కారణంగా కందుకూరు నియోజకవర్గం లో పంటలు కోల్పోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ నియోజవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు బుధవారం ఒక ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గం లోని ప్రజలు అధిక శాతం వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గత రెండు మూడు సంవత్సరాలుగా సకాలంలో వర్షాలు లేక పంటలు సాగులేక వరుసలు బాట పడుతున్న వైనం ప్రభుత్వ నివేదికలే తెలుపుతున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో ఈ సంవత్సరం మెట్ట ప్రాంతాల్లో సాగుచేసిన పొగాకు మినుము మిరప పంటల సాగుపై వర్షాలు తీవ్ర ప్రభావం చూపాయని అన్నారు రైతులు ఆవేదన తో విలవిలాడుతున్నారని అన్నారు. వెంటనే పంటల నష్టాన్ని గుర్తించి సర్వే చేసి రైతులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రైతులు పక్షాన సిపిఐ ఉద్యమిస్తుందని పేర్కొన్నారు.

ఉజ్వల పథకం ద్వారా ఉచిత గ్యాస్ పంపిణీ

విశాలాంధ్ర-జలదంకి : కేంద్రం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉజ్వల పథకం ద్వారా గురువారం జలదంకి, గోపన్న పాలెంలో శ్రీ మాలకొండ స్వామి ఇండేన్ గ్రామీణ విట్రాక్ , జలదంకి ఆధ్వర్యంలో ఉచిత గ్యాస్ కనెక్షన్ పంపిణీ జరిగింది. ఎంపిడివో సింగయ్య,సర్పంచ్ వేంకారెడ్డి, ఏజెన్సీ బాధ్యులు పులిగుంట మధుమోహన రెడ్డి, బీజేపీ నేత వడ్డే శ్రీనాథ్ రెడ్డి, మానేజర్ నిషీ చేతుల మీదగా గ్యాస్ కనెక్షన్, సిలిండర్, పొయ్యి అందజేశారు.

పేద ప్రజల గుండెచప్పుడు జగనన్న జడ్పిటిసి

విశాలాంధ్ర-ఉదయగిరి: రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల గుండెచప్పుడు జగనన్న అని స్థానిక జడ్పిటిసి సభ్యులు మోడీ రామాంజనేయులు పేర్కొన్నారు గురువారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణంలో జరిగిన ఆంధ్రప్రదేశ్‌కు జగనన్న ఎందుకు కావాలి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి సమపాళ్లలో జరుగుతుందని అన్నారు గత తెలుగుదేశం ప్రభుత్వంలో పెన్షన్ కావాలన్నా జన్మభూమి కమిటీల చుట్టూ తిరిగి అలసిపోయే వారిని అన్నారు జగనన్న పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు తలుపుతట్టి ఇస్తున్నారని పేర్కొన్నారు నవరత్నాలలో ముఖ్యంగా విద్యాధీన అమ్మ ఒడి జగనన్న చేయూత అనే కార్యక్రమాలు ఎంతగానో ప్రచారించకంగా ఉన్నాయన్నారు. వృద్ధాప్య వికలాంగ ఒంటరి మహిళ వారి ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లు అందజేస్తున్న వాలంటీర్లను అభినందనలతో ముంచేస్తారు అదేవిధంగా ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులకు అందజేయడంలో ప్రభుత్వానికి ప్రజలకు వారధులుగా నిలిచారన్నారు. వాలంటీర్లు ఇంటి ఇంటికి వెళ్లి ప్రభుత్వం నుంచి వారు పొందుతున్న ప్రయోజనాలను వివరించాలని కోరారు అలాగే ఆంధ్రప్రదేశ్కు జగనన్న ఎందుకు కావాలి అని వివరించాలన్నారు. మొదటగా పంచాయతీ ఆవరణంలో మా నమ్మకం నువ్వే జగనన్న బ్యానర్ను ఆవిష్కరించారు అనంతరం బస్టాండ్ సెంటర్లో వైఎస్ఆర్సిపి జెండాను జడ్పిటిసి సభ్యులు మోడీ ఆంజనేయులు ఆవిష్కరించారు గ్రామపంచాయతీ సర్పంచ్ పావులూరి సామ్రాజ్యం అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరసయ్య బిట్ రెండు ఎంపీటీసీ షేక్ పెద్ద మస్తానీ వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గానుగుంటపల్లి ఓబుల్ రెడ్డి సీఎం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ షేక్ ముర్తుజ హుస్సేన్ వక్తబోర్డు డైరెక్టర్ గడాల్సి ఎస్థాని వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు ఉప్పుటూరి హరి షావుకారు రియాజ్ గ్రామ వార్డ్ మెంబర్లు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

muthoot HOUSING FINANCE

ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : టిసి నం.14/2074-7, ముత్తూట్ సెంటర్, పున్నెన్‌రోడ్, తిరువనంతపురం-695 034,
కార్పొరేట్ ఆఫీస్ : 12/ఏ 01, 13వ అంతస్తు, పరిణీ క్రెసెంజో, ప్లాట్ నం.సి38 & సి39, బంద్రా కుర్లా కాంప్లెక్స్-జి బ్లాక్ (ఈస్ట్), ముంబై-400051, ఇ-మెయిల్ ఐడి: authorised.officer@muthoot.com

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) కింద

ఇందుమూలంగా ఈ కింద పేర్కొనబడిన రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు), హామీదారు(లు)లకు తెలియజేయునది ఏమనగా... సంబంధిత నోటీసులు జారీ చేసిన వ తేదీ నుంచి 60 రోజుల్లోగా తాజా పర్చిన వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులతో పాటు కంపెనీకి బకాయి పడ్డ మొత్తాలను చెల్లించవలసిందిగా ముత్తూట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ("ఎంహెచ్ఎఫ్‌సిఎల్") అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువుకునే సెక్షన్ 13(12) కింద డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది. మీకు ప్రత్యామ్నాయ సర్వీసుగా నోటీసు యొక్క ఈ ప్రచురణ. రుణం తిరిగి చెల్లించేందుకు ఎంహెచ్ఎఫ్‌సిఎల్‌కు రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు), హామీదారు(లు)ల ద్వారా ఈ కింద పేర్కొన్న ఆస్తి(లు) హామీగా పెట్టబడినవి.

వ. నం.	రుణగ్రహీత/సహ రుణగ్రహీత/ హామీదారు పేరు/రుణ ఖాతా సంఖ్య	ఎన్‌పీఏ తేదీ	డిమాండ్ నోటీసు తేదీ	బకాయి మొత్తం
1	రుణ ఖాతా సంఖ్య MHFLPRONLR000005002970 1.మనుబోలు హరికృష్ణ, 2. మనుబోలు వజ్రమ్మ	29-అక్టోబరు-2023	29-నవంబరు-2023	28-నవంబరు-2023 నాటికి రూ.10,32,225.07/- (పది లక్షల ముప్పది రెండు వేల రెండువందల ఇరవై ఐదు రూపాయల ఏడు పైసలు మాత్రమే)
	హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: ఎస్పీఎస్సార్ నెల్లూరు జిల్లా-524314, ఇందుకూరిపేట ఎస్ఆర్ఓ పరిధిలు, ఇందుకూరిపేట మండలం, దేవీస్‌పేట గ్రామ పంచాయతీ, పగవారిపాలెం, లేబూరు బిట్-2 యొక్క సర్వే నం.753, డి.నం.10-24 నందు గల 20 అంకణములు లేదా 160 చదరపు గజాల విస్తీర్ణపు భూమి కలిగియున్న ఆస్తి మొత్తంగా. **హద్దులు:** తూర్పు: రాజా స్ట్రీట్, పడమర: వల్మేటి రామిరెడ్డి భూమి, ఉత్తరం: ములకలపల్లి షాలింరాజ్ భూమి, దక్షిణం: వీధి.			

పైన పేర్కొన్న విధంగా రుణగ్రహీత, సహ-రుణగ్రహీత(లు) & హామీదారు(లు) ఎంహెచ్ఎఫ్‌సిఎల్‌కు బకాయి చెల్లించడంలో విఫలమైనట్లయితే పైన పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తిని స్వాధీనం చేసుకునే హక్కు ఎంహెచ్ఎఫ్‌సిఎల్ కలిగియున్నది. మొత్తంగా రుణగ్రహీతల నష్టాలు, ఖర్చు మరియు బాధ్యతలపై చట్ట ప్రకారం కంపెనీకి అందుబాటులో ఉన్న అటువంటి ఇతర చర్యలను తీసుకోబడతాయి. ఎంహెచ్ఎఫ్‌సిఎల్ ముందస్తు అంగీకారం లేకుండా పైన పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తి(లు)ని విక్రయం, లీజు ద్వారా లేదా మరో విధంగా బదలాయించడం నుంచి సర్ఫేసీ చట్టం సెక్షన్ (13) లోని నిబంధనల కింద రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు), & హామీదారు(లు)లను నిషేధించడమైనది.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేదీ: 08 డిసెంబరు, 2023 సం/- అధీకృత అధికారి, ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున

ఓటర్ల కొరకు స్పెషల్ డ్రైవ్ మళ్లీ ఏర్పాటు చేయాలి- టిడిపి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: రాజకీయ ప్రతినిధులతో కలెక్టర్ కార్యాలయం లో జిల్లా రెవిన్యూ అధికారిలవన్న సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఓటర్ 6,7,8 వచ్చిన ఫామ్‌లపై స్పెషల్ సమ్మరీ రివిజన్ మీటింగ్ జరిగింది. ఈనెల 2,3తేదీలలో ఈసీఐ పెట్టిన స్పెషల్ డ్రైవ్ పెట్టిన సంగతి తెలిసిందే. కాని మిచాంగ్ తూఫాన్ నేపథ్యంలో స్పెషల్ డ్రైవ్ కొంతమంది ప్రజలు ఉపయోగించు కోలేక పోయారు ఇందు కోసం. ఈ నేపథ్యంలో మరలా రెండు రోజులు ఓటర్ల కొరకు స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేయమని కోరుతూ తెలుగుదేశం పార్టీ ప్రతినిధిగా షేక్ రసూల్ డిఆర్‌ఓ నుకోరారు. డిఆర్‌ఓ స్పందిస్తూ మీ ప్రతిపాదనను మినిట్స్ లో పెట్టి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వీలైనంత వరకు స్పెషల్ డ్రైవ్ పెట్టడానికి ప్రయత్నిస్తామని డీఆర్‌ఓ తెలిపారు.

కందుకూరు ప్రభుత్వ ఐటిఐలో కంప్యూటర్ ఉచిత శిక్షణ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు ప్రభుత్వఐ.టి.ఐ.ఆధ్వర్యంలో పిఎంకెవివై 4.0పథకం ద్వారా యువతి యువకులకు 18 సం:లు నిండి, పదవ తరగతి, ఆపైన అర్హత గల నిరుద్యోగులకు స్వల్ప కాలికా మూడు నెలల డోమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ (కంప్యూటర్) ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు ప్రిన్సిపాల్ జె.హెచ్. హర్షవర్ధన్ తెలియజేశారు . కోర్సు రెండవవారం నుండి ప్రారంభిస్తున్నామన్నారు.కావున ఉచిత శిక్షణ కోర్సులో చేరుటకు రిజిస్ట్రేషన్ చేయబడుతుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థినీ, అభ్యర్థులు తమ ఎస్ ఎస్ సి సర్టిఫికేట్ ఆధార్ కార్డ్, పాస్‌పోర్ట్‌సైజ్ ఫోటోతో టిఆర్ఆర్ డిగ్రీ కాలేజీ ప్రాంగణం లోని ప్రభుత్వ ఐ.టి.ఐలో సంప్రదించగలరు. 8185955585, 9182491072, 9177460894 మరిన్ని వివరాలకు ఈ పైన ఉన్న ఫోన్ నంబర్లను సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

త్వరితగతిన సమస్యలు పరిష్కరించండి: అనిల్‌కుమార్ యాదవ్

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్: నగరంలోని తుఫాన్‌కు దెబ్బతిన్న ప్రాంతాల్లో త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలని నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ అధికారులు ఆదేశించారు. నగర నియోజక వర్గం లోని ఎన్టీఆర్ నగర్, రాయపు పాలెం, తడికల బజార్ సెంటర్, బర్మాషల్ గుంట, వెంగల్ రెడ్డి నగర్ తదితర ప్రాంతాల్లో గురువారం నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఆయన మాట్లాడుతూ తుఫాన్ కు దెబ్బతిన్న ప్రాంతాల్లో 90 శాతం మేర పునరుద్ధరణ పనులు పూర్తి చేశామని చెప్పారు. చిన్న చిన్న సమస్యలను కూడా సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. కార్పొరేటర్లు తుఫాను దెబ్బతిన్న ప్రాంతాల్లో పర్యటిస్తూ ఎప్పటికప్పుడు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడడంలో సఫలీకృతులయ్యారని వారిని అభినందించారు. ముంపు ప్రాంతాల ప్రజలకు భోజన వసతి కూడా కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ పునరుద్ధరణ కోసం ఆ శాఖ సిబ్బంది రేయింబవళ్ళు కష్టించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూసారని అన్నారు. విద్యుత్ పునరుద్ధరణ కోసం కడప కర్నూలు వంటి జిల్లాల నుంచి 250 మందిని తీసుకువచ్చి పనులు చేయించామని వివరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గోతం అరుణ, కామాక్షి దేవి, ఓబిలి రవిచంద్ర, సంక్రాంతి అశ్విని, పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని ఈరోజు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇవ్వటం జరిగింది ఈ సందర్భంగా అంగన్వాడి ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు రాజేశ్వరి రహమతునిస మాట్లాడుతూ అంగన్వాడీ సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 12వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీల సమ్మె జరుగుతుందని కందుకూరు అంగన్వాడీ ప్రాజెక్టులో పరిధిలో ఉన్న టీచర్లు ఆయాలు అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు ప్రధానమైన డిమాండ్లు అంగన్వాడీల వేతనాలు పెంచాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని వేతనంలో సగం పెన్షన్ గా ఇవ్వాలని హెల్పర్లకు ప్రమోషన్ వయోపరిమితి 50 సంవత్సరాలు పెంచాలని రాజకీయ జోక్యం అరికట్టాలని 6 ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేయాలి అన్ని యాపులు కలిపి ఒకే యాప్ మార్చాలి సర్వీస్ లో ఉండి చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి బీమా అమలు చేయాలి పెండింగ్ లో ఉన్న సెంటర్ అద్దెలు 2017 బకాయిలు చెల్లించాలి9 వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం కల్పించాలి తొలగించాలి సంక్షేమ పథకాలు అమలు చేయాలి లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరా చేయాలి ప్రీ స్కూలు బలోపేతం చేయాలి. ఈ కార్యక్రమంలో సిఐటియు అంగన్వాడి ప్రాజెక్ట్ గౌరవ అధ్యక్షులు ఎస్ఏ గౌస్ అంగన్వాడి రాష్ట్ర కమిటీ నాయకులు ఏ అనురాధ అంగన్వాడి కందుకూరు ప్రాజెక్టు లీడర్లు ఉమామహేశ్వరి మస్తానమ్మ కేశవ కుమారి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఆస్థాన ఏ ఖాదరి మహబూబియ గంధ మహోత్సవం

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట :ఏఎస్పేట మండలం గండు వారి పల్లె వద్ద వెలసివున్న ఆస్థాన ఏ ఖాదరిచమన్ మహబూబియా గౌసే ఏ పాక్ వారి 13వ ఉరుసు గంధ మహోత్సవం గురువారం తహలేల్ ఫాతిహా తో ముగిసింది. దర్గా ముతవల్లి మహబూబ్ అలీ భాష షా ఖాదరి ఆధ్వర్యంలో గందోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఐదవ తేదీన గంధం ,ఆరవ తేదీ ఉరుసు, దీపాలంకరణ, ఏడో తేదీ తహలీల్ ఫతేహ ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పు వాయిద్యాలు పూల చెద్దర్లు బాణాసంచా పేలుళ్లతో గంధం తీసుకువెళ్లారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం భక్తులకు గంధం పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మహీధర రెడ్డి సహకారంతో పెద పవనిలో కాలువ నిర్మాణం

విశాలాంధ్ర-లింగసముద్రం: నిరంతరం ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కరించటం తో పాటు నిరంతరం ప్రజలకే ప్రాధాన్యత ఇచ్చే కందుకూరు శాసన సభ్యులు మానుగుంట మహిధర్ రెడ్డి మరోసారి ప్రజల సమస్యలను గుర్తించి సహకారం అందించారు ఈ క్రమంలో మండల పరిధిలోని పెదపవని గ్రామంలో ప్రజల విజ్ఞప్తి మేరకు కాలువ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడంతో ఆ పనులను వైసీపీ నాయకులు వలి దగ్గరుండి నాణ్యతగా చేయిస్తూ ప్రజల పక్షాన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు

ఆడుదాం ఆంధ్ర రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయండి- డిటిడబ్ల్యూ

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలంలోఆడుదాంఆంధ్ర క్రీడలకు సంబంధించిన ఆడియన్స్ ప్లేయర్స్ సర్వే,రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిలా్లగిరిజన సంక్షేమశాఖ అధికారి బోగోలుమండలఆడుదాంఆంధ్ర ప్రత్యేకఅధికారి పరిమళ అధికారులనుఆదేశించారు సచివాలయాలవారీగావాలంటీర్ యాప్ ద్వారానిర్వహిస్తున్న రిజిస్ట్రేషన్‌లను మండలపరిషత్ అభివృద్ధి అధికారి వెంకట సుబ్బారావుతో కలిసి బోగోలు బిట్1 సచివాలయాన్ని బుధవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలో సచివాలయం,మండల, నియోజక వర్గ స్థాయిలో నిర్వహించ తలపెట్టినక్రీడాపోటీలకు క్రీడాకారులను రిజిస్ట్రేషన్ చేసే ప్రక్రియబోగోలుమండలంలో వెనకబడిఉందని క్రీడాకారుల రిజిస్ట్రేషన్ కేవలం 31.5% మాత్రమేజరిగిందని దీనినిబాగా పెంచాల్సినఅవసరంఉందన్నారు సచివాలయ సిబ్బంది వాలంటీర్ల సమన్వయంతోకార్యక్రమాన్ని వేగవంతంచేయాలన్నారు పై కార్యక్రమంలోఆమెతోపాటు మండలవిద్యాశాఖఅధికారులు పెంచలనరసింహారావు, జయమ్మ పంచాయతీ కార్యదర్శి జయలక్ష్మి మహిళా పోలీస్ పుష్పలత సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు

గ్రామపంచాయతి కార్యాలయము, ఉదయగిరి, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

ఆర్.సి.నెం. 21/2023 తేది. 07.12.2023

వేలము టెండరు ప్రకటన

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఉదయగిరి మండలము, ఉదయగిరి పంచాయతికి చెందిన ఈ క్రింది షెడ్యూలు - 1,2లలో కనపరిచిన వేలం మరియు టెండరు రుసుములు చెల్లించి తేది. 12.12.2023 మంగళవారం ఉదయము 11 గం॥ల నుండి మధ్యాహ్నం 2.00 గం॥ల వరకు టెండర్లు స్వీకరించబడును వేలము ఉ॥ 11.30 గం॥లకు బహిరంగవేలము నిర్వహించుచున్నాము మరియు గ్రామ పంచాయతికి అవసరమైన సామగ్రి సరఫరా చేయుటకు వచ్చిన సీల్డ్ టెండర్లను మధ్యాహ్నము 3 గం॥లకు హాజరైన టెండరు దారుల సమక్షంలో తెరువబడును. సదరు వివరములకు కార్యాలము పనివేళలలో తెలుసుకొనవచ్చును.

వ.నెం.	వేలము వివరములు	నిర్ణయించిన మద్దతుధరఒక(1) సంవత్సరమునకు ఒక్కింటికి	కాల పరిమితి	వేలం దరావత్తు
షెడ్యూలు-1	మార్కెట్‌లో దక్షిణ వైపు రూము నెం.01	రూ.65,000-00	01.11.2023 నుండి 31.10.2023	రూ.10,000
	మార్కెట్‌లో దక్షిణ వైపు రూము నెం.02	రూ.55,000-00	01.11.2023 నుండి 31.10.2023	రూ.10,000
	మార్కెట్‌లో దక్షిణ వైపు రూము నెం.03	రూ.25,000-00	01.11.2023 నుండి 31.10.2023	రూ.10,000
	మార్కెట్‌లో దక్షిణ వైపు రూము నెం.04	రూ.20,000-00	01.11.2023 నుండి 31.10.2023	రూ.10,000
	మార్కెట్‌లో దక్షిణ వైపు రూము నెం.05	రూ.10,000-00	01.11.2023 నుండి 31.10.2023	రూ.10,000
	మార్కెట్‌లో ఉత్తరం వైపు రూము నెం01	రూ.65,000-00	01.11.2023 నుండి 31.10.2023	రూ.10,000
	మార్కెట్‌లో దక్షిణ వైపు రూము నెం.02	రూ.52,000-00	01.11.2023 నుండి 31.10.2023	రూ.10,000
	మార్కెట్‌లో దక్షిణ వైపు రూము నెం.03	రూ.26,000-00	01.11.2023 నుండి 31.10.2023	రూ.10,000
	మార్కెట్‌లో దక్షిణ వైపు రూము నెం.04	రూ.20,000-00	01.11.2023 నుండి 31.10.2023	రూ.10,000
	మార్కెట్‌లో దక్షిణ వైపు రూము నెం.05	రూ.10,000-00	01.11.2023 నుండి 31.10.2023	రూ.10,000
	ప్రైవేటు వాహనాలు	రూ. 31,000-00		
	మాంసం మార్కెట్	రూ. 32,000-00		
	కూరగాయల మార్కెట్	రూ. 30,000-00		

	టెండరు వివరాలు	టెండరు ధరావత్తు
షెడ్యూలు-2	వీధిలైట్లు, విడిభాగాలు, సరఫరాచేయుటకు (కలెక్టర్ గారి అప్రూవల్‌తో)	రూ. 500-00
	పారిశుధ్యపనిముట్లు, బ్లీచింగ్, సున్నం సరఫరా చేయుటకు	రూ. 500-00
	ఎల్ఎఫ్ ఫారాలు, స్టేషనరీ సరఫరా చేయుటకు	రూ. 500-00
	కాంట్రాక్టు సిబ్బంది పూర్తికాలపు సిబ్బందికి చెప్పులు, నూనె, యూనిఫారం, దఫాలవారీగా సరఫరాచేయుటకు	రూ. 500-00
	పిడబ్ల్యుఎస్ స్కీం విడిభాగాలు సరఫరా చేయుటకు	రూ. 500-00
	కాలిపోయిన మోటార్లు రివైండింగ్ చేయుటకు మరియు ట్రాక్టర్‌లో మోటార్లు దించుటకు లాగుటకు	రూ. 500-00

గమనిక: పై తెలుపబడిన వేలము మరియు టెండరు అదే రోజు తేదియందు అనివార్యకారణము వలన ప్రభుత్వ సెలవు దినముగా ప్రకటించినయెడల మరుసటికి వాయిదా వేయబడునని వేలము టెండరు రద్దుచేసే అధికారము పంచాయితీ కార్యదర్శికి కలదు. రూము ల బకాయిలు కలవారు బకాయి మొత్తం కట్టిన తరువాత మాత్రమే వేలంపాటలో పాల్గొనుటకు అర్హులు.

సం/- ఆర్. పరసయ్య, పంచాయితీ కార్యదర్శి, ఉదయగిరి గ్రామపంచాయతీ, ఉదయగిరి మం॥, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

మురికినీళ్ల మధ్య అంగన్వాడీ స్కూల్

విశాలాంధ్ర-మర్రిపాడు :మండల పరిధి లోని పెగలపాడు గ్రామం ఎస్సీ కాలనీలో ఉన్న అంగన్వాడి కేంద్రం మురికి నీళ్ల మధ్య దుర్వాసన వెదజల్లుతు పిల్లలకి ఇబ్బందికరంగా మారింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అంగన్వాడి కేంద్రం నీట మునగడం వలన చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వం అందజేస్తున్న వివిధ రకాల పోషక పదార్థాలు అంగన్వాడీ కేంద్రంలో పంపిణీ చేయడం జరుగుతుంది. వాటిని తెచ్చుకొనుటకు వచ్చే గర్భిణీలకు అంగన్వాడి ముందు ఉన్న మురికి వాసన అధికంగా ఉండడంతో దోమల బెడదాతో గర్భిణీలు, పిల్లలు వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది. కేంద్రంలో మురికి నీటితో అపరిపరిశుభ్రంతో అంటు రోగాల బారిన పడే ప్రమాదం ఉంది.

తీర ప్రాంత వాసులకు శుద్ధినీరు వితరణ

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: స్థానిక 53వ డివిజన్ పరిధిలోని పెన్నానది గాంధీ గిరిజన కాలనీ, తదితర ప్రాంతాల బాధితులకు, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గురుకుల కిషోర్ ఆధ్వర్యంలో గురువారం శుద్ధినీరు, బ్రెడ్లు వితరణ చేశారు. వరదల కారణంగా ఆ పరిసర ప్రాంతాలలో పర్యటించి ఇళ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ బాధితులను ఆదుకునేలా ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో జీవించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా వర్షాల కారణంగా తీవ్ర నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రైతులు వరద ముప్పు కారణంగా నష్టాలు చవి చూశారని ప్రభుత్వం వారిని ఆదుకోవాలని కోరారు.

pnb Housing Finance Limited Ghar Ki Baat

రిజిస్టర్డ్ ఆఫీస్ : 9వ అంతస్తు, అంతరిక్ష్ భవన్, 22, కె.జి.మార్గ్, న్యూఢిల్లీ - 110001

పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, గ్రౌండ్ ఫ్లోర్ ప్రాపర్టీ, బేరింగ్ నం.5, మాతృశ్రీ ఆర్కేడ్, 100 అ॥ల రింగ్ రోడ్డు, 1వ ఫేజ్, 2వ స్టేజ్, బిటిఎం లేఅవుట్, బెంగళూరు-560076

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క చాప్టర్ -3 యొక్క సెక్షన్ 13(2), ఈరోజు వరకు సవరించినట్లు నిబంధన 3(1)తో చదివే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు,2002 కింద నోటీసు

వాయిదాలు/వడ్డీ చెల్లింపు విఫలమైనందున రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా/నేషనల్ హౌసింగ్ బ్యాంక్ మార్గదర్శకాల ప్రకారం మీ యొక్క రుణ ఖాతా నిరర్థక ఆస్తి (ఎన్‌పిఏ)గా వర్గీకరించబడిందని ఈ కింద పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులకు మేము, పీఎన్‌బీ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకపై 'పీఎన్‌బిహెచ్ఎల్' గా చదువునది).. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట "చట్టం"గా చదువునది) యొక్క చాప్టర్ -3 యొక్క సెక్షన్ 13(2) కింద మా అధీకృత అధికారి ద్వారా డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. అసల్లు, వడ్డీ యొక్క వాయిదాలు మొదలైన వాటి చెల్లింపులో మీ యొక్క వైఫల్యాలు ఇందులోని అంశాలు. ఇంకా, ఇతర కారణాలతో మీరు డిమాండ్ నోటీసు అందుకోవడం నుంచి తప్పించుకుంటున్నారని మేము విశ్వసిస్తున్నాము, అందుకే మేము పేర్కొన్న చట్టం యొక్క సెక్షన్ 13(2) కింద అవసరమైన ఈ డిమాండ్ నోటీసు ప్రచురణ చేస్తున్నాము. ఈ డిమాండ్ ప్రచురణ తేదీ నుండి 60 రోజుల వ్యవధిలో, ఈ కింద పేర్కొన్న బకాయి మొత్తాన్ని తాజాపర్చిన వడ్డీ, ఛార్జీలతో సహా పీఎన్‌బీహెచ్ఎల్ చెల్లించవలసిందిగా మీకు పిలుపునివ్వడమైనది. విఫలమైనట్లయితే పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4)లోని అన్ని లేదా ఏదైనా నిబంధనల ప్రకారం అవసరమైన చర్య/చర్యలను పీఎన్‌బీహెచ్ఎల్ తీసుకుంటుంది. లేదా రుణగ్రహీతలు మరియు హామీదారుల హామీగా పెట్టిన ఆస్తులను స్వాధీనం చేసుకోవడం సహా హామీగా పెట్టిన ఆస్తులన్నీ లేదా ఏదైనా ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ ఆస్తులపై చట్టంలోని సెక్షన్ 13(4) యొక్క నిబంధనల్లోని అన్నీ లేదా అవసరమైన చర్య/చర్యలను తీసుకుంటుంది. బహిరంగ వేలం, ప్రజల నుంచి కొటేషన్లు, టెండర్లు ఆహ్వానించుట లేదా ప్రైవేటు ఒప్పందం ద్వారా హామీగా పెట్టిన ఆస్తుల వేలం కొరకు ఈ నోటీసు ప్రచురణ తేదీ వరకు పీఎన్‌బీహెచ్ఎఫ్ఎల్ ద్వారా వెచ్చించిన అన్ని వ్యయాలు మరియు ఖర్చులతో కలిసి మొత్తం బకాయిని చెల్లించేందుకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13, ఉప సెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా ఆహ్వానించడమైనది. ఇంకా, పైన పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తులను అమ్మకం, లీజు లేదా మరేదైనా ఇతర మార్గంలో బదిలీ చేయకుండా చట్టంలోని 13(13) కింద మిమ్మల్ని నిషేధించడమైనది.

లోన్ ఎక్కౌంట్ సంఖ్య(లు)	రుణగ్రహీత & సహ-రుణగ్రహీతపేరు/చిరునామా	డిమాండ్ నోటీసు తేదీ	డిమాండ్ నోటీసు తేదీ నాటికి మొత్తం బకాయి
HOU/HYD/0617/394374	"శ్రీమతి అర్చన చక్రవర్తుల, తల్లి సీతాకుమారి, ఫ్లాట్ నం.404, దేవి రెసిడెన్సీ, లక్ష్మీనగర్ ఇంటీరియర్, బాలాజీ నగర్, గీతాంజలి స్కూల్ వెనుకపక్క, నెల్లూరు-524 002, శ్రీమతి చక్రవర్తుల సీతా కుమారి, భర్త రామానుజాచారి, ఫ్లాట్ నం.404, దేవి రెసిడెన్సీ, లక్ష్మీ నగర్, ఇంటీరియర్, బాలాజీ నగర్, గీతాంజలి స్కూల్ వెనుకపక్క, నెల్లూరు-524002, ఇద్దరూ కేఎస్ఆర్ కోర్డెలియా, ఫ్లాట్ నం. Cboo-03,67/1 వద్ద కూడా అందుబాటులో ఉంటారు.	14-11-2023	14-11-2023 నాటికి రూ. 54,95,910/- (యాభై నాలుగు లక్షల తొంభై ఐదు వేల తొమ్మిది వందల పది రూపాయలు మాత్రమే)

తనఖాపెట్టబడిన ఆస్తి(లు): బెంగళూరు, బెంగళూరు ఈస్ట్ తాలూకా, కృష్ణరాజపురం హొబ్లీ, దాసరహళ్లి గ్రామం వద్ద నివాసిత భూములుగా బదలాయించిన సర్వే నం.67/1లోని 1 ఎకరం 11 గుంటలు కొలత మరియు సర్వే నం.67/2లోని 1 ఎకరం 09 గుంటలు. హద్దులు: తూర్పు: సర్వే నం.65 ఆధారంగా ఉన్న ఆస్తి, పడమర: సర్వే నం.67/1లో మిగిలిన భూమి, ఉత్తరం: సర్వే నం.67/1 మరియు 67/2 లో మిగిలిన భూమి, దక్షిణం: సర్వే నం.68 ఆధారంగా ఉన్న ఆస్తి. షెడ్యూల్ 'బి' ఆస్తి: షెడ్యూల్ 'ఎ' ఆస్తి (ఐది 440 చదరపు అడుగులు) యొక్క మొత్తం డెవలప్‌మెంట్‌లో తగిన అవిభాజ్య వాటా, హక్కు, టైటిల్, ప్రయోజనం, యాజమాన్యం షెడ్యూల్ 'సి' ఆస్తి (అపార్ట్‌మెంట్). బ్లాక్-బి గా నిర్మిస్తున్న "కేఎస్ఆర్ కోర్డెలియా" యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లో నివాసిత అపార్ట్‌మెంట్ బేరింగ్ నం. సిబి-ఓఓ-03 మరియు షెడ్యూల్ 'ఎ' ఆస్తి మరియు లివింగ్, డైనింగ్, 3 బెడ్‌రూమ్‌లు, కిచెన్, యుటిలిటీ, 3 టాయిలెట్లు మరియు బాల్కనీ, కారు పార్కింగ్‌తో కూడిన ఉమ్మడి ప్రదేశాలలో దామాషా వాటాతో సహా 1367 చదరపు అడుగుల సూపర్ బిల్ట్-అప్ ఏరియా. హద్దులు: తూర్పు: కారిడార్ & సిబి-ఓఓ-02, పడమర: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, ఉత్తరం: సిబి-ఓఓ-04

ప్రదేశము : కర్నాటక, తేదీ: 08/12/2023 సం/-(అధీకృత అధికారి), పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున

పునరుద్ధరణ పనులు వేగవంతం

కమిషనర్ వికాస్ వికాస్ మర్మత్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ : నగరపాలక సంస్థ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో చేరిన వర్షపు నీటిని, కూలిన వృక్షాలను తొలగించి, సౌకర్యాలను పునరుద్ధరించాలని కమిషనర్ వికాస్ మర్మత్ అధికారులను ఆదేశించారు. స్థానిక 24వ డివిజన్ కల్లూరుపల్లి ఇందిరమ్మ కాలనీ వరదముంపు ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య నిర్వహణ పనులను అధికారులతో కలిసి కమిషనర్ గురువారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్ని ప్రధాన ప్రాంతాల్లో రోడ్లపైకు చేరిన వరద నీటిని తొలగించేందుకు అవసరమైన పూడికతీత పనులు, కాలువల ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తిచేయనున్నామని ప్రకటించారు. కాలనీలో అవసరమైన రోడ్ల మరమ్మతులు, నూతన రోడ్ల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. వర్షపు ప్రభావానికి గురైన అన్ని ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లి అంటురోగాలు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఖాళీ స్థలాల్లో ఆగివున్న వరద నీరు కాలువల ద్వారా ప్రవహించేందుకు అవసరమైన ప్రాంతాల్లో యంత్రాల సహాయంతో గండ్లు కొట్టించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. అనంతరం వేదయపాలెం, తడికల బజారు, వాకర్స్ రోడ్, బారకాస్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణ పనులను కమిషనర్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమాల్లో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకాశం కాలేజ్ ఎన్‌సిసి విద్యార్థుల విరాళాల సేకరణ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ ఎన్.సి.సి క్యాడెట్ల సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా గురువారం ఒంగోలులో జరిగిన విరాళాల సేకరణ కార్యక్రమంలో ప్రకాశం ఎన్.సి.సి విద్యార్థులు పాల్గొన్నారు. సైనికులకు మేమున్నామని భరోసా కల్పిం చాలని ఆశిస్తూ స్వచ్ఛంద విరాళాల సేకరణ కార్య క్రమంలో పాల్గొనడం హర్షదాయకమని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య వ్యక్తం చేశారు.

కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలను సద్వినియోగం చేసుకోండి

యూనియన్ బ్యాంక్ మేనేజర్ రామకృష్ణ విజ్ఞప్తి

విశాలాంధ్ర-జలదంకి: కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల కోసం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని యూనియన్ బ్యాంక్, జలదంకి మేనేజర్ రామకృష్ణ అన్నారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి , ప్రధానమంత్రి సురక్ష యోజన పథకం ల ద్వారా జీవితాలకు భీమా ఉంటుందన్నారు. బ్యాంక్ లో కానీ, పోస్ట్ ఆఫీస్ లో కానీ అకౌంట్ కలిగి ఉన్న ప్రతీ ఒక్కరికీ భీమా ఉంటుందన్నారు.ఒక ఫామ్ ఫిలప్ చేయడం తో భీమాకు అర్హత కలుగుతుందన్నారు.18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ బ్యాంక్ లో అకౌంట్ కలిగి ఉండాలన్నారు18సంవత్సరాల వయస్సు నుండి 40 సంవత్సరాల వయస్సు వాళ్ళు అర్హులని,60 సంవత్సరాలు నిండిన తరువాత నెల నెలా పెన్షన్ వస్తుననన్నారు. గురువారం గోపన్న పాలెంలో సర్పంచ్ గందు వెంకా రెడ్డి అధ్యక్షతన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిడివో,ఇతర శాఖల అధికారులు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. జలదంకి లో జరిగిన కార్ర్యమానికి సర్పంచ్ అనురాధ అధ్యక్షతన వహించారు.మండల బీజేపీ అధ్యక్షులు బ్రహ్మారెడ్డి,యువ నేత వద్దే శ్రీనాథ్ రెడ్డి, ఇతర శాఖల అధికారులు, సచివాలయాల సిబ్బంది, వాలంటీర్ లు,అంగన్వాడీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

నాగమల్లేశ్వరి కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని వందుగుంటకు చెందిన నాగమల్లీశ్వరి కుటుంబానికి ఆత్మకూరు ఏఎస్ఆర్ డిగ్రీ కళాశాల చైర్మన్ మట్లి సురేంద్రరెడ్డి ఆర్థిక సహాయం అందచేశారు. మున్సిపల్ పరిధిలోని 18వ వార్డుకు చెందిన నాగమల్లేశ్వరి దీనస్థితిని మీడియా ద్వారా తెలుసుకున్న సురేంద్రరెడ్డి బాధిత కుటుంబాన్ని గురువారం కలిసి రూ.15వేలు ఆర్థిక సహాయం అందచేశారు. తమ కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేసిన దాత సురేంద్రరెడ్డికి నాగమల్లీశ్వరి కుటుంబసభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆయన వెంట బుజ్జిరెడ్డి ఉన్నారు.

తుఫానులో అధికార యంత్రాంగం పనితీరు భేష్.. ఎమ్మెల్సీ పర్వత రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: గత నాలుగు రోజులుగా మిచౌంగ్ తుఫాను ప్రభావంతో కురిసిన వర్షాలతో జిల్లా ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. అయితే జిల్లా అధికార యంత్రాంగం ఎప్పటి కప్పుడు అప్రమత్తమై నష్ట నివారణ చర్యలు చేపట్టిందని తెలిపారు. తన కార్యాలయంలో తూర్పు మీడియా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ హరి నారాయణ జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్రెడ్డిలు తుఫాను బాధితులను ఆదుకోవడంలో అహర్నిశలు శ్రమించారన్నారు. 21,వేల మంది తుఫానుబాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించి ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకున్నారని ప్రశం సించారు. ప్రధానంగా నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్ మరమ్మత్, కృషితో కార్పొరేషన్ సిబ్బంది తక్షణ చర్యలు చేపట్టిప్రజలకు మంచినీరు పునరావాసం కల్పించారని తెలిపారు.విద్యుత్ శాఖ అధికారులు ఎంతగానో శ్రమించి తుఫాను ప్రభావిత ప్రాంతాలలో..12 గంటల్లోవిద్యుత్ నుపునరుద్ధరించడం అద్భుతమని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సూచనలతో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పర్యవేక్షణలో అధికారులు, వాలంటీర్లు తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు అండగా సేవలందించారని తెలిపారు. వరద ప్రాంతాల్లో నష్ట పోయిన ప్రజలకు ప్రభుత్వం తక్షణసాయంగా 2500 రూపాయలు,బియ్యం, నిత్యా వసరమైన వస్తువులను అందజేసి వారిని ఆదుకుందని తెలిపారు.అలాగే వర్షాలకి తడిచిన, రంగుమారినధాన్యాన్ని గిట్టుబాటు ధరకుకొనుగోలుచేసేలా సీఎం అధికారు లకు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలనలో కరువు అనేది లేకుండా ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు. అలాగే జగన్ పాలనలో కూడా ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా. పూర్తిస్థాయిలో వర్షాలు కురిసి. పంటలు పండించుకుంటూ ఎంతో సుభిక్షంగా, ఉన్నారని తెలిపారు.

ఓటు అనే ఆయుధంతో పోరాడుదాం

తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్:మనం వేసే ఓటు భవిష్యత్తును నిర్ణయి స్తుందని, 18 సంవత్సరాలు పూర్తి అయిన యువత ఈ నెల 9 వ తేదీ లోపు కొత్తగా ఓటర్ గా నమోదు చేయించుకోవాలని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు, జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం యువతను అన్ని విధాలా మోసం చేస్తూ కాలం వెల్లభుచ్చుతున్నదని, ఓటు అనే ఆయుధంతో ద్వారా రానున్న ఎన్నికలలో బుద్ధి చెప్పాలని, ఆయుధం లేని పోరాటం అవివేకమని, ఓటు అనే ఆయుధంతో పోరాడుదామని అని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్ పిలుపునిచ్చారు. ఓటర్ నమోదు కార్యక్రమం డిసెంబర్ 9 వ తేదీతో ముగుస్తుండడంతో ప్రసాద్ యువతకు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు, ఓటు రాజ్యాంగం కల్పించిన గొప్ప అయుధమని, మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్ణయిస్తుందని, విలువలు పాటించే నాయకుడిని ఎన్నుకుని రాష్ట్ర భవితను కాపాడాలని కోరారు, ప్రతి ఓటు కీలకమేనని, ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్త తమ పరిధిలోని ఓటర్లను నమోదు చేసేందుకు బాధ్యతగా వ్యవహరించాలన్నారు, ఓటర్ నమోదు కు కేవలం రెండు రోజుల సమయం మాత్రమే ఉందని ఓటర్ జాబితాలో ఓట్లు లేని వారు, 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ డిసెంబర్ 9 లోపు తప్పనిసరిగా తమ ఓట్లన నమోదు చేసుకోవాలని బెజవాడ ప్రసాద్ సూచించారు.

గృహ ప్రవేశ వేడుకల్లో ఎమ్మెల్యే మేకపాటి

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరు మున్సిపల్ పరిది లోని 22వ వార్డు వైఎస్సార్సీపీ నాయకుడు చెరుకూరు శ్రీనివాసులునాయుడు నూతన గృహ ప్రవేశ వేడుకలకు ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి హాజరయ్యారు. నెల్లూరుపాళెంలో శ్రీనివాసులునాయుడు నూతన గృహానికి పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి ఎమ్మెల్యే మేకపాటి పాల్గొని శ్రీనివాసులునాయుడు దంపతులకు అభినందనలు తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ కెవి శ్రావణ్ కుమార్, డాక్టర్ ప్రణీత్, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, వైఎస్సార్సీపీ నాయకులు ఉన్నారు.

ఇంద్ర సర్వీసుపై 15 శాతం రాయితీ

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరు నుండి బెంగళూరుకు వెళ్లే ఇంద్ర సర్వీసు బస్సు టిక్కెట్పై 15 శాతం రాయితీ అందిస్తున్నట్లు ఆత్మకూరు డిపో మేనేజర్ కరిమున్నిసా గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గురువారం నుంచి డిసెంబర్ 31 వరకు 15 శాతం రాయితీ కల్పిస్తున్నామని, ఇంధ్ర ఛార్జీ ధర రూ. 1016 ఉండగా రాయితీ పోను రూ.883 ఉంటుందన్నారు. ఒకే సారి వెళ్లేందుకు, వచ్చేందుకు టిక్కెట్ రిజర్వేషన్ చేసుకుంటే మరో 10 శాతం రాయితీ అదనంగా అందచేస్తామని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

"ఆడుదాం ఆంధ్రా" రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం - కమిషనర్ వికాస్ మర్మత్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న"ఆడుదాం ఆంధ్రా" టోర్నమెంటు రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేసి ఎక్కువ సంఖ్యలో క్రీడాకారులు, వీక్షకులు పాల్గొనేలా ప్రోత్సాహం కల్పించాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ అధికారులకు సూచించారు. కమిషనర్ కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని గురువారం నిర్వహించారు. నెల్లూరు జిల్లా స్థాయిలోను, మండల, మున్సిపల్, నగర పాలక సంస్థ వార్డుల స్థాయిల్లో క్రీడల్లో పాల్గొనేవారికి అన్ని స్థాయిల్లోని అధికారులు, సచివాలయాల కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని టోర్నమెంటులో ఎక్కువ సంఖ్యలో క్రీడాకారులు పాల్గొనేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. వలంటీర్లు తమ పరిధిలో ఇంటింటి సర్వే నిర్వహించి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. 15 సంవత్సరాలు దాటిన వారిని క్రీడాకారులుగా, 8 సంవత్సరాలు దాటిన వారినుంచి వీక్షకులుగానూ రిజిస్ట్రేషన్ ద్వారా నమోదు చేయించాలని సూచించారు.ఈ నెల15వ తేదీ నుంచి జనవరి 26 వ తేదీ వరకు రాష్ట్ర స్థాయిలో జరగనున్న టోర్నమెంటులో క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, బ్యాడ్మింటన్ క్రీడలను కాంపిటీషన్ విభాగంలో నిర్వహిస్తున్నట్లు కమిషనర్ తెలియజేసారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు జిల్లా స్థాయి అధికారులు పర్యవేక్షించాలని కమిషనర్ సూచించారు. ఆసక్తి ఉన్నవారు సచివాలయాలతో పాటు 1902, ఆన్లైన్ విధానాల్లో కూడా రిజిస్ట్రేషన్ చేసుకునేలా అవగాహన కల్పించాలని కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో సెంట్రల్ సి.ఈ.ఓ నాగరాజ కుమారి, డి.ఎస్.డి.ఓ యతిరాజులు, అదనపు కమిషనర్ శర్మద, టి.పి.ఆర్.ఓ ప్రసాద్ రావు పాల్గొన్నారు.

కొత్తూరుకు ట్యాంకర్లతో మంచినీటి సరఫరా

విశాలాంధ్ర-బిట్రగుంట : బోగోలు మండలం విశ్వనాథరావుపేట మేజర్ పంచాయతీలోని కొత్తూరు గ్రామానికిగతకొద్దిరోజులుగానీటి సరఫరానిలిచిపోవడంతో గ్రామస్తులుతీవ్ర అసౌకర్యానికి గురయ్యారు గ్రామపంచాయతీ సర్పంచ్ గందూరిమంజుల మరమ్మతులకు గురైనమోటారును బాగుచేయించినప్పటికీ మిచౌంగ్ తుఫానుకారణంగా విద్యుత్ సరఫరా నిలిచి పోవడంతోనీటి సరఫరా చేయలేక పోయారు. విషయం తెలుసుకున్న మండల కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు యువత అధ్యక్షుడు మేకల శ్రీనివాసులు ఎంపీటీసీసభ్యుడు ఎకెసుందరరాజు బోగోలకుచెందిన పావనిచారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులుబోగిరిప్రభాకర్, యోహాను సహకారంతో ట్యాంకర్ల ద్వారా గ్రామస్తులకు నీటిసరఫరా చేశారునీటకష్టాలు తాత్కాలికంగా తీరడంతో గ్రామప్రజలు ఆనందాన్ని వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో స్థానికవైకాపా నాయకులు ఎండ్లూరి తిరుపతి గోమటంరాజ్ కుమార్ దుంపరమేష్ ఎండ్లూరి శ్రీనివాసులు పీరిగ బుజ్జమ్మ తదితరులు ఉన్నారు.

టమోటో వాహనం బోల్తా...

విశాలాంధ్ర -మర్రిపాడు:మండల పరిధిలోని నెల్లూరు ముంబై జాతీయ రహదారిపై నందవరం మోడల్ స్కూల్ సమీపంలో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. టమోటా లోడుతో వెళ్తున్న బొలెరో మినీ ట్రక్ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో బొలెరో ట్రక్ లో ఉన్న డ్రైవర్ అదృష్టవశాత్తు ప్రమాదం నుండి స్వల్ప గాయాలతో బయటపడగా టమోటాలు అన్ని నేలపాలయ్యాయి.బద్వేలు వైపు నుండి నెల్లూరు వైపు వెళ్తుండగా డ్రైవర్ నిద్ర మత్తు లోకి వెళ్లడంతో మార్గమధ్యలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

వెలుగు కార్యాలయంలో అలజడి.!

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల పరిధిలోని స్త్రీ శక్తి కార్యాలయం సిబ్బంది నిత్యం వివాదాల తో పలు అక్రమాలకు కేంద్ర బిందువుగా మారింది .ముఖ్యంగా వెలుగు సీసీ లు మరియు యానిమేటర్ లు విధులు నిర్వహించడం లో స్వలాభం లేనిది పనిచేయడం లేదు అనే చర్చ భలం గా వినిపిస్తోంది.ప్రస్తుతం కొనసాగుతున్న అధికారి విధుల లో చేరిన కొత్తలో అవినీతి కి ఆస్కారం లేకుండా పనిచేయాలంటూ తమ ఫోన్ నెంబర్ అన్ని బ్యాంక్ ల వద్ద అతికించి ఆర్భాటం చేశారు.కానీ ఇప్పుడు ఆ ఊసే లేదు దాని తో రెచ్చిపోతున్న కింది స్థాయి సిబ్బంది ఒక్కొపనికి ఒక్కో రేటు ని నిర్ణయించి పై అధికరికి ఇంత తమకు ఇంత అంటూ భాగాలు వేసుకొని తమకు అడ్డే లేదు అంటూ రెచ్చిపోతున్నారు అని పలువురు చర్చించుకుంటున్నారు.ముఖ్యంగా వెలుగు కార్యాలయానికి చాకిచర్లకు ఉన్న సంబంధం ఏమో తెలియదు కానీ అధికారి ఎక్కువ శాతం చాకిచర్ల లో ఉంటున్నప్పటికీ చాకిచర్ల నుండి అనేక సమస్యలు వెల్లువెత్తుతున్నాయి స్వయంగా ఒక బాధిత మహిళ కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహిధర్ రెడ్డిని స్వయంగా కలిసి అర్జీ సమర్పించి తమకు అన్యాయం జరిగిందని తమకు చెప్పుతాను అని చెప్పినందుకే తనని గ్రూపు నుండి తెలియకుండానే తొలగించి అనేక ఇబ్బందులకు గురి చేశారని తన ఆవేదనను చెప్పుకుంది దీనిని బట్టి అక్కడ ఉన్నవారందరికీ అర్థమైన విషయం ఏమిటంటే వెలుగు కార్యాలయంలో జరుగుతున్న పరిణామాలు ఏ విధంగా ఉన్నాయో వారు ఎవరికి సేవ చేసేందుకు విధులు నిర్వహిస్తున్నారు తెలియరావడం లేదు లోను ఇప్పించడంలో లేటవుతుందని అడిగి లేట్ చేస్తే గడపగడపలో శాసన సభ్యులకు విన్నపించుకుంటానని చెప్పినందుకే తనని గ్రూపులో నుంచి తీసివేశారని ఆ బాధిత మహిళ తన ఆవేదనను వ్యక్తం చేసింది దీనిపై ఎలా స్పందిస్తారో చూడాలి.